# సూర్య

18 వ వసంతంలోకి ...

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

శుక్రవారం 7 మార్చి 2025 పేజీలు : 8


# స్థానికులకే ఉపాధి కల్పన


- ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు భూమిపూజలో పాల్గొన్న మంత్రి
- డీసీసీ కార్యాలయం, లెన్స్‌కార్టు పరిశ్రమకు
- భూనిర్వాసితుల ఋణం తీర్చుకుంటాం



మహేశ్వరం, మేజర్‌న్యూస్ ( మార్చి 06): పరిశ్రమలలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ,ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం తుక్కుగూడ మున్సిపాటిలో 12 కోట్లతో డీసీపీ కార్యాలయం, రావిర్యాలలో 1500 కోట్లతో లెన్స్ కార్టు పరిశ్రమలకు భూమి పూజను నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మిగతా 2లో

# వారు మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లే

- అధికారం కోల్పోయి అక్కసుతో మాట్లాడుతున్నారు
- పదేళ్లలో బీఆర్ఎస్ పాలమూరుకు చేసింది శూన్యం
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 06) : బీఆర్ఎస్ నాయకులు మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని, అబద్దాలను మాట్లాడటంలో వారికి సాటి ఎవరూ లేరని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మండిపడ్డారు. గురువారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలమూరు కోసం పదేళ్ల కాలంలో ఎంతో చేశామని మీడియా ముందు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేసిన వాఖ్యలను ఆయన ఖండించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు గురించి మాజీ మంత్రి , మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు మాట్లాడే అర్మత లేదన్నారు. చేసిందంతా చేసి నేడు అధికారం కోల్పోయి అక్కసుతో సత్యహరిశ్చంద్రుల్లా మాట్లాడటం వారికే చెందుతుందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పాలమూరు వలసల జిల్లా అని అధికారంలోనికి వచ్చాక జిల్లాను సస్యశ్యామలం చేస్తామని చెప్పిన బీఆర్ఎస్ నాయకులు పదేళ్లుగా ఆ మాటలను మరిచింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇష్టాను సారంగా ప్రాజెక్టుల డీపిఆర్‌లను మారుస్తూ బడ్జెట్‌లో కేటాయింపులను మారుస్తూ దోచుకోవడమే పనిగా పెట్టుకున్న నేతలను ప్రజలు ఇండ్లకే పరిమితం చేశారన్నారు. మిగతా 2లో

# అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ...

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతి రెడ్డి
- పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తిరుపతి రెడ్డి

దౌల్తాబాద్,మేజర్ న్యూస్ (మార్చి 06)ః అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతి రెడ్డి తెలిపారు. మండలంలో మిగతా 7లో



# జిల్లాలో ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలకు 113 మంది గైర్హాజరు..

- ప్రశాంతంగా ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు
- వికారాబాద్‌లో పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 06)ఃవికారాబాద్ జిల్లాలో ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు గురువారం ప్రశాంతంగా ప్రారంభ మయ్యాయి. మొదటి సంవత్సరం విద్యార్థుల మాదిరిగానే సెకండ్ ఇయర్ విద్యార్థులు సరైన సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఈసారి ఒక్క నిమిషం నిబంధనను నిషేధించి 5 నిమిషాల గ్రేస్ పీరియడ్ రూల్ అమలు చేయడంతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగలేదు.ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా జనరల్‌లో 5725 మంది విధ్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 75 మంది గైర్హాజరుతో 5650 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.ఓకేషనల్ విభాగంలో 1206 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 38 మంది గైర్హాజరుతో 1168 మంది పరీక్షలు రాశారు. మొత్తంగా ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షల మొదటి రోజు 6931 మందిలో 113 మంది గైర్హాజరుతో 6818 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగిందని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి శంకర్ నాయక్ తెలిపారు. అంతకుముందు తాండూరు పట్టణంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఎస్పీ నారాయణ రెడ్డి,వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,పట్టణ సీఐ బి.భీమ్ కుమార్‌లతో కలిసి పరిశీలించారు.



వికారాబాద్‌లో పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్పీ నారాయణ రెడ్డి,డీఎస్పీ,సీఐ.

# నిరుపేద తల్లిదండ్రులకు వరం కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు

★నందిగామ మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 06):ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలోని తెలంగాణ కాగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు నిరుపేద తల్లిదండ్రులకు వరంలా మారాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసిన కళ్యాణలక్ష్మి పథకం చెక్కులను గురువారం మాజీ ఎంపిపి ప్రియాంక శివశంకర్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలందరు సద్వియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రాజేష్, కాంగ్రెస్ నాయకులు జిల్లెల్ల రామ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నర్సింహులు, మాజీ ఎంపీటీసీ దేపల్లె కుమార్ గౌడ్, చంద్రపాల్ రెడ్డి, నాయకులు బొమ్మగళ్ల నర్సింహులు, చించోటి కృష్ణ గౌడ్, ఎర్రగారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అరచేతిలో ఈజీఎస్ సమాచారం

★ అందుబాటులోకి కొత్త యాప్

★ పారదర్శకత, నిధుల దుర్వినియోగానికి చెక్




మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 06) : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పారదర్శకతను పెంచేలా కేంద్ర ప్రభుత్వం నూతన యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఉపాధిహామీ కూలీలకు అందుబాటులో ఉండేలా దీనిని రూపొందించారు. ఈ పథకంలో ఎలాంటి అవకతవకలు లేకుండా పూర్తిగా పారదర్శకత ఉండేలా యాప్‌ను ఏర్పాటు చేశారు. జన్ మన్ నరేగా పేరుతో వచ్చిన ఈ కొత్త యాప్ కూలీలకు సులభంగా సమాచారం అందేలా తీర్చిదిద్దారు. కూలీలు చేసిన పని, వేతనం వివరాలు, గ్రామాలలో ఉపాధి హామీ పనులు యాప్‌లో రాగా ఉపాధి కూలీలకు యాప్ వరంగా మారనుంది. కూలీలు చేసిన పనులకు సంబంధించి జమ చేయబడ్డ వేతనాల వివరాలను తెలుసుకునేందుకు బ్యాంకుల వద్దకు వెళ్లక తప్పడంలేదు. పని ఒత్తిడి కారణంగా బ్యాంకు సిబ్బంది కూలీల వేతనాల వివరాలను తెలిపేందుకు సమయం కేటాయించలేకపోతున్నారు. దీంతో తమ వేతనాలు పడ్డాయా, లేదా అనే సంశయం వారిలో నెలకొనేది. సమాచార లోపంతో తమ ఖాతాలో జమ చేసిన వేతనాలను విత్‌డ్రా చేసుకొని అవసరానికి తగ్గట్టు సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. కొత్తగా వినియోగంలోకి వచ్చిన 'జనమనరేగా' యాప్‌తో ఉపాధిహామీ సమాచార చిక్కులకు చెక్‌పడింది.

★ సులభంగా యాప్ డౌన్‌లోడ్ గూగుల్ ప్లే ద్వారా సులభతరంగా 'జనమనరేగా' యాప్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న యాప్‌లో కూలీల హాజరు , నగదు జమ, విభాగాలపై నొక్కితే సంబంధిత వివరాలు క్షణాల్లో ప్రత్యక్షమవుతాయి. యాప్ ఓపెన్ చేసి కనిపించే కాలంలో రాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామపంచాయతీ వివరాలను నమోదు చేసి ఉపాధిహామీ జాబ్‌కార్డు నెంబర్ అప్‌లోడ్ చేసిన వెంటనే కుటుంబ సభ్యుల వివరాలు కనిపిస్తాయి. వారిలో పనులకు హాజరైన కూలీ పేరుపై నొక్కితే పనివివరాలు , జమ చేసిన వేతనాలు కనిపిస్తాయి. 2023 నుంచి కూలీల వివరాలు చూసుకునేలా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఈ యాప్‌ను రూపొందించింది. అదే విధంగా కూలీల హాజరు వేతనాలు జమకాకపోవడానికి కారణాలు సైతం 'జనమనరేగా' యాప్‌లో తెలుసుకోవడంతోపాటు, వేతనాలు ఏ బ్యాంకులో జమ చేశారన్న వివరాలు కూడా కనిపిస్తాయి. దీంతోపాటు స్థానికంగా జరిగే అక్రమాలపై నేరుగా కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖకు ఫిర్యాదు చేసేలా యాప్‌లో అవకాశం కల్పించారు. అయితే గత ఈ ఏడాది ఏప్రిల్ నుంచి యాప్ వినియోగంలో అమల్లోకి వచ్చినప్పటికి కూలీలకు అవగాహన కొరవడి సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు.

# వారు మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లే

***మొదటిపేజీ తరువాయి...***

ఎన్నికల ప్రచారంలో భాగంగా అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ లక్ష్మిదేవిపల్లి ప్రాజెక్టు నా మానస పుత్రిక అనలేదా, కుర్చి వేసుకుని ప్రాజెక్టును పూర్తి చేస్తా అన్న మాటలు మీరు మరచి పోయారా అని ప్రశ్నించారు. లక్ష్మిదేవి పల్లి ప్రాజెక్టు పూర్తి చేయకపోతే ఓట్లు అడగను అన్న అంజయ్య యాదవ్ ఏ మొహం పెట్టుకుని ఇప్పుడు మాట్లాడుతున్నారని మండి పడ్డారు. కాళేశ్వరం పేరుతో రాష్ట్ర బడ్జెట్‌ను దోచుకుని పోతుంటే చూస్తూ కూర్చున్న మీరు లక్ష్మిదేవిపల్లి విషయంలో ఏం చేశారో మీ పాత్ర తెలపాలన్నారు. కనీసం భూసేకరణ కూడా చేయకుండా ప్రాజెక్టులను పూర్తి చేస్తామని దొంగ మాటలు చెప్పారని అన్నారు. ప్రజాస్వామ్యంలో వాస్తవాలు మాట్లాడాలని పాలమూరును పూర్తిగా అణచివేతకు గురి చేశారన్నారు. ఎస్ఎల్‌బిసి విషయంలో అగ్గిపెట్టె దొరకని హరీష్ రావు అబద్దాలు మాట్లాడుతున్నారని, పొడవుగా పెరిగినా తెలివి మోకాళ్లలో ఉందని విమర్శించారు. ఆంద్ర పాలకుల పాలనలో తెలంగాణ వివక్షతకు గురైందన్న మీ నాయకుడు ఆంద్ర నాయకురాలు రోజా ఇంటికి వెళ్లి రొయ్యల పులుసు, రాగిసంకటి తినడం నీటి దోపిడి జరుగుతుంటే మాజీ సీఎం జగన్ ను ప్రగతి భవన్‌కు పిలిపించుకుని ఆలింగనం చేసుకోలేదా అని ఎద్దేవా చేశారు. ప్రజలు మిమ్మల్ని ఛీ కొట్టినా మీకు బుద్ధి రాలేదని, సన్నాసుల్లా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ నాయకులను ఉద్దేశించి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు అభివృద్ధికి కృత నిశ్చయంతొ ఉన్నారని, పాలమూరు అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు వాడుకుంటానని మంత్రివర్గం ముందు భహిరంగ సభలో ఆయన తెలిపిన విషయాన్ని గుర్తుచేశారు. మీలా అధికకారం ఉంటే ఒకలా లేకుండా మరోలా మాట్లాడే అలవాటు లేదన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస చైర్మెన్ బాబర్ ఖాన్ , మండల పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, జంగా నర్సింలు, హరినాథ్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ దామోదర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వెంకట్ రాంరెడ్డి, నందిగామ మాజీ ఎంపిపి ప్రియాంక శివశంకర్ గౌడ్, సీనియర్ నాయకులు రఘు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అధికారులు స్పందించాలి

## "బాలాపూర్ మండల తహసిల్దార్‌కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి"

బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 06):సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బాలాపూర్ మండల తాసిల్దార్ ఇంద్రాదేవికి రంగారెడ్డి కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, వి. శేఖర్ సభ్యులతో కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బడంగ్పేట్ లోనీ ప్రజా సమస్యలపై బస్తీలోనున్న రోడ్లు డ్రైనేజీలు స్ట్రీట్ లైట్లు సర్వే చేయాలని కోరారు. అదేవిధంగా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డబల్ బెడ్ రూమ్ గ్యాస్ సబ్సిడీ ఉచిత కరెంటు గృహ లక్ష్మీ వంటి సంక్షేమ పథకాలు అమలు కాని పరిస్థితి ఉంది అని ప్రభుత్వం వెంటనే పేదలకు రేషన్ కార్డులు డబల్ బెడ్రూంలు అందజేయాలని లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు పిలుపు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తాసిల్దార్ సానుకులంగా స్పందించి మీరు చెప్పిన సమస్యలన్నీ పలు కాలనీల్లో సందర్శించి, పరిష్కరించడానికి పలువురు అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనురాధ, లక్ష్మి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చిన బీజేపీకి తిరుగులేదు

### –బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 6)ః దేశంలో, రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చిన బీజేపీకి తిరుగులేదని బీజేపీ చేవెళ్ల మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. కరీంనగర్– నిజామాబాద్– అదిలాబాద్– మెదక్ నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థి సి.అంజిరెడ్డి విజయం సాధించడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారతీయ జనతా పార్టీ తెలంగాణలో బలపడుతుందని, రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధిస్తుందని ప్రజలు నమ్మకంతో ఉన్నారని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చిన బీజేపీకి తిరుగులేదన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రులు బీజేపీపై నమ్మకం, అపారమైన విశ్వాసం చూపించారన్నారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన అంజిరెడ్డి, మల్క కొమురయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిజేఎంసి కమిషనర్ శరత్చంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ బుర్ర సాగర్ గౌడ్



గండిపేట, మేజర్ న్యూస్ (మార్చి 06) :బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ కార్పొరేటర్ బుర్ర సాగర్ గౌడ్ అన్నారు. గురువారం శరత్చంద్ర జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మాజీ కార్పొరేటర్ కమిషనర్ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బుర్రసాగర్ గౌడ్ మాట్లాడుతూ.. మున్సిపల్ కమిషనర్ నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం విధుల్లో చురుకుగా పనిచేస్తారని గుర్తు చేశారు. ఆయన ఇదే ఉత్సాహంతో నిండు నూరేళ్లు పనిచేయాలని ఆకాంక్షించారు.

# స్థానికులకే ఉపాధి కల్పన



***మొదటిపేజీ తరువాయి...*** 52 ఎకలరాలలో లెన్స్ కార్టు కళ్ల అద్దాల పరిశ్రమ ఏర్పాటుతో 2 వేల మందికి ఉపాధి కల్పించడం జరుగుతుందని అన్నారు. భూములు ఇచ్చిన రైతులకు ప్లాట్లు, పరిహారం, ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేస్తామని, లెన్స్ కార్టు పరిశ్రమతో మహేశ్వరం నియెజకవర్గానికి మరింత పేరు రానుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, టీయుఫ్ఐడీసీ చైర్మెన్ చల్లా నర్సింహరెడ్డి, మహేశ్వరం నియోకవర్గం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, సీపీ సుధీర్‌బాబు, డీసీసీ సునితారెడ్డి, ఏసీపీలు లక్ష్మీకాంతా రెడ్డి, రాజు, నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, అనితారెడ్డి, మేయర్ పారిజాత నర్సింహరెడ్డి, రఘుమారెడ్డి, బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి,కరుణాకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి,జైపాల్‌రెడ్డి, మాధవరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష రూపాయల విరాళం ప్రకటించిన ఎన్ టీవీ ప్రతినిధి రామిడి నర్సిరెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 06):టీచర్స్ కాలనీలో నిర్మాణం అవుతున్న శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి శ్రీ భవాని రామలింగేశ్వర సహిత అభయ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి రోడ్ నెంబర్16 నంది హిల్స్ కాలనీ నివాసి ఎన్టీవీ రిపోర్టర్ రామిడి జ్యోతి నర్సిరెడ్డి లక్ష రూపాయలు విరాళం ప్రకటించి అందులో గురువారం నాడు 50వేల రూపాయలు ఆలయ కమిటీ సమక్షంలో ఈ డబ్బు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఆలయ కమిటీ సభ్యులు విరాళం చేసిన దాతలు తదితరులు ఉన్నారు.

# నేతకానిలపై తుపాకి పెట్టి మాదిగలను కాలుస్తున్న మందకృష్ణ

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి రవి ఆగ్రహం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :30 ఏళ్లగా వర్గీకరణ ఉద్యమాన్ని తానే నడిపిస్తున్నానన్న మందకృష్ణ, సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణ పైన చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటున్న నేపథ్యంలో ఆ ఫలాలను మాదిగ దక్కకుండా చేయాలని మందకృష్ణ కుట్రలకు తరలిపోయాడని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి రవి ఆగ్రహించారు. వర్గీకరణ క్రెడిట్ తనకు రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ కి పోతుందని భయపడుతున్న మందకృష్ణ మాదిగ , ఇప్పుడు నేతకాని కులస్తులపైన తుపాకి పెట్టి మాదిగ జాతిని కాల్చుతున్నాడని ఆయన ఆరోపించారు. గురువారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్ లో అంబేద్కర్ సంఘాల సమాఖ్య అధ్యక్షుడు రాపోలు రాములు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఇంచార్జి నందు నరసింహారావు, కన్వీనర్ మీసాల మల్లేష్ ల తో కలిసి మాట్లాడారు. మందకృష్ణ మాదిగకు వర్గీకరణ ఇష్టం లేదని, అందుకే వివిధ కుల సంఘాలతో ముఖ్యమంత్రికి రిప్రజెంటేషన్లు ఇస్తున్నాడని అన్నారు. వర్గీకరణ ఆపాలని తాను ఎన్ని కుట్రలు చేసినా, గురువారం క్యాబినెట్లో రిపోర్టును మళ్లీ యధావిధిగా ఆమోదించడం అభినందనీయంగా చెప్పారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో వర్గీకరణ చట్టం కూడా యధాతథంగా ఉండాలని మాదిగలు కోరుకుంటున్నట్లుగా వెల్లడించారు .కృష్ణ మాదిగ ట్యాంక్ బండ్ లో దూకిన వర్గీకరణ ఆగదని హెచ్చరించారు. వర్గీకరణ చట్టమైన తర్వాత తెలంగాణ వ్యాప్తంగా మాదిగల కృతజ్ఞత యాత్ర చేస్తామని తెలిపారు. ఈ యాత్ర 10 రోజులపాటు 33 జిల్లా కేంద్రాల్లో జరగనున్నట్లు వెల్లడించారు. మాదిగలు రేవంత్ రెడ్డి వెంటే ఉంటారని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ నంద్రున్ నరసింహ మాదిగ, ఎన్ డి ఎస్ ఎస్ జాతీయ ఉపాధ్యక్షులు బుదల బాబురావు, ఎమ్మార్పీఎస్ కేఎస్ బాబు రాష్ట్ర అధ్యక్షులు బోయిని ఎల్లేష్, బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదిగ యూత్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్, మాదిగ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జెర్రిపోతుల సాయన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు వరలక్ష్మి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మారపాటి సాయిలు, నంగనూరు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కేవీకి మోకాలి ఆపరేషన్..



ముహీరాబాద్ మేజర్న్యూస్ :తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కేవీ రమణాచారికి బేగంపేటలోని కిమ్స్-సన్షైన్ దవఖానలో బుధవారం మోకాలికి శస్త్ర చికిత్స జరిగింది. గత కొంత కాలంగా మోకాలి నొప్పితో భాధపడుతున్న రమణాచారికి ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ గురువారెడ్డి నేతృత్వంలోని వైద్యుల బృందం మోకాలికి శస్త్ర చికిత్స నిర్వహించారు. రమణాచారికి మోకాలి శస్త్రచికిత్స విజయవంతమైనట్లు తెలిపారు.గత రెండు సంవత్సరాల క్రితం ఒక కాలికి శస్త్రచికిత్స చేయించుకున్నారు. మళ్లీ ఆయనకు మరో కాలికి శస్త్ర చికిత్స అవసరం పడడంతో తప్పని పరిస్థితిలో దానికి కూడా బుధవారం చికిత్స చేయించుకున్నారు. ఐసీయులో చికిత్స పొందుతున్న రమణాచారిని గురువారం ప్రత్యేక గదికి తరలించి మరో మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందిన అనంతరం ఆరోగ్యం మెరుగుపడగానే డిశ్చార్జి చేసే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించారు. ఒక నెలరోజుల పాటు ఫిజియోథెరపి ప్రక్రియ ద్వారా ఆయన కోలుకుంటారని వైద్యులు తెలిపారు.

# మారుతి నగర్ శివాజీ పార్క్ లో బోర్ పనులకు సర్వే



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని మారుతీ నగర్ లో గురువారం కార్పొరేటర్ శ్రవణ్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ కాలనీలో నూతనం గా ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ (శివాజీ)పార్క్ ను ఆయన పరిశీలించారు. స్థానికులు వినతి మేరకు ఇక్కడ బోర్ సదుపాయం ఏర్పాటు చేసేందుకు జియోలోజిస్ట్ ద్వారా సర్వే చేయించారు. ఈ సర్వే లో రెండు పాయింట్స్ ను గుర్తించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...శివాజీ పార్క్ ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. పార్క్ గోడల పైన అస్టేటిక్ పెయింట్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జియోలజిస్ట్ రామారావు, రాజు, వెంకటేష్,మాజీ కౌన్సిలర్ విజయ్, వేణుయాదవ్, జై కృష్ణ, రాంచందర్ ముదిరాజ్, శంకర్, రవి,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విలేకరుల దోపిడీని అరికట్టాలి

- ఇంటి నిర్మాణ యజమానులను దోసుకుంటున్న నకిలీలు
- దళిత బహుజన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పి ఎన్ చారి



సైఫాబాద్, మేజర్ న్యూస్: మీరు కొత్త ఇల్లు కట్టు కుంటున్నారా, నీటికోసంబోర్ వేయించు కుంటున్నారా, మీలాంటి వారికోసం ఎదురు చూస్తున్న కొంతమంది మీవద్దకు నెంబర్ లేని వాహనాల్లో వొస్తారు. తాము మీడియా (విలేకరులు)అని, పేరే తెలియని పేపర్ లు, యూ ట్యూబ్ ఛానల్స్ ప్రతినిధులమని, ఇంటి యజమానులను భయ భ్రాంతులకు గురించేయడమే కాకుండా, అన్నీ ప్రభుత్వ నిర్మాణ అనుమతులున్నా, జి హెచ్ ఎం సి, అధికారులతో చెప్పి ఇంటిని కూల్చివేయిస్తామని బెదిటిస్తున్న నకిలీ విలేకరులు లక్షల్లో ఇంటి యాజమానుల నుండి డోసుకుంటున్నారని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వందల్లో నకిలీ విలేకరులు నిత్యం ఇదే దందా కొనసాగిస్తూ, నిజ మైన పాత్రికేయులకు సమాజంలో ఉన్న గౌరవాన్ని దిగజార్చడమే కాకుండా వారినీ దోపిడీ దార్లుగా ముద్రవెస్తున్న నకిలీ పేపర్లు, యుట్యూబ్ ఛానల్ల పేరుతో చాలామని అవుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులను, ఇంటి నిర్మాణం చేసుకుంటున్న యజమానులను బెదిరిస్తూ దండుకుంటున్న వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకోవాలని, దళిత బహుజన పార్టీ, తెలంగాణ రాష్ట్ర, కార్యదర్శి, పడకంటి. నర్సింహా చారి కోరారు, నల్లకుంటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ లోని శివారు ప్రాంతాల్లో నకిలీ విలేకరుల బెడద నేటికీ ఉందని, కొన్ని సంవత్సరాలనుండి నగరంలో వీరి బెదిరింపు దోపిడీ కీ అడ్డులేకుండా పోయిందన్నారు.అంబర్ పేట నియోజక వర్గం లో వీరి ఆగదాలు మితిమీరిపోయాయాని,తాజాగా నల్లకుంటలో అన్నీ అనుమతులతో, ఓ ఇంటి నిర్మాణం జరుగుతుండగా, నకిలీ విలేకరు లైన సురేష్ ,(నారాయణ గూడా) సూరన్న ( ఎ ల్ బినగర్) కు చెందిన దోపిడీ దారులు రెండు నెలలుగా, సదరు ఇంటి యజమానిని స్వయంగా బెదిరించడమే కాకుండా, సెల్ ఫోన్ ల ద్వారా రెండు లక్షలు ఇవ్వాలని వేదిస్తున్నారని నర్సింహా చారి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చెప్పినా మేము వినమని, అధికారులతో చెప్పి ఇంటిని కూల్చియిస్తామని బెదిరించారని, పూర్తి ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు. స్థానిక విలేకరులకు విషయం తెలియచేయగా, నకిలీ విలేకరులు వారేవరూ తమకు తెలియదని స్పష్టం చేశారని, అలాంటి వారి వల్ల తమకు అపఖ్యాతి వస్తోందని, వారు విచారం వ్యక్తం చేసారని నర్సింహా చారి వెల్లడించారు. ఇలాంటి దోపిడీ దారుల పట్ల పోలీసు ఉన్నతా ధికారులు, జర్నలిస్ట్ యూనియన్ లు చర్యలు తీసుకోవాలని నర్సింహా చారి విజ్ఞప్తి చేసారు.

# జవహర్నగర్లో కార్పొరేటర్, అధికారుల పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ మెయిన్ రోడ్డు నుండి జవహార్ నగర్ లలో కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ ఈఈ లక్ష్మణ్, ట్రాఫిక్ సిఐ నరసింహ, డీఈ లౌక్య, ఏ ఈ శ్రీకాంత్ లతో కలిసి పర్యటించా రు. స్థానికంగా నెలకొన్న సమస్యలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..గోపాల్ నగర్ మెయిన్ రోడ్డు నుండి జవహార్ నగర్ లైఫ్ స్ప్రింగ్ ఆసుపత్రి వరకు (మెయిన్ రోడ్ 2 సైడ్స్) సీసీ రోడ్డు నిర్మాణం కోసం రూ 52 లక్షలు మంజూరైనాయని, ఈ పనులు త్వరలో ప్రారంభమవు తాయని తెలిపారు. కార్యక్ర మంలో వర్క్ ఇన్స్పెక్టర్ రజినీ కాంత్, కిషోర్, నారాయణ,ముత్యం రెడ్డి,అరుణ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత జీఎన్ వీ సతీష్ కు మైనంపల్లి హన్మంతరావు పరామర్శ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఇటీవల ప్రమాదంలో గాయపడిన మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జీఎన్ వీ సతీష్ కుమార్ ను గురువారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరామర్శించారు. ఆయన యోగ క్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకుని పరిపూర్ణ ఆరోగ్యంతో మల్కాజిగిరి ప్రజలకు తన వంతు సేవలను అందించాలని ఈ సందర్భం గా మైనంపల్లి హన్మంతరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, నాయకులు వెంకటేష్ యాదవ్,నక్క ప్రభాకర్ గౌడ్,బీకే శ్రీనివాస్, గుండా నిరంజన్,సంతోష్ రాందాస్ ముది రాజ్,కన్నా,ఇస్తారి తదితరు లు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ బాక్స్ డ్రైన్ పనులు త్వరగా ప్రారంభించాలి

## సమీక్ష సమావేశంలో.. కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్ అధికారులకు ఆదేశాలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ నుండి బండ చెరువు వరకు బాక్స్ డ్రెయిన్ పనులు త్వరలో ప్రారంభమవుతాయని కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో ఎస్ ఎన్ డీపీ అధికారులు ఏఈ వశిష్ట, డిఇ సందీప్, కాంట్రాక్టర్ లతో అభివృ ద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ...హనుమాన్ నగర్, ఆర్టీసీకాలనీ మీదు గా బండ చెరువు వరకు ఎస్ ఎన్ డీ పి ద్వారా బాక్స్ డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం సుమారు 1 కోటి 70 లక్షలు నిధులు మంజూ రైనా ఇంకా ఈ పనులు ఎందుకు మొదలు పెట్టలేదని ప్రశ్నించారు. గత ఏడాది తాను ప్రజల అభ్యర్థన మేరకు అధికారులతో కలిసి ఆ కాలనీలో పర్యటించి ప్రతిపాదనలు తయారు చేసి పంపితే, నిధులు శాంక్షన్ అయ్యి 9 నెలలు కావస్తున్నా ఇంకా పనులు ప్రారంభం కాలేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే రెండు, మూడు రోజుల్లోనే ఈ పనులు మొదలు పెడతామని ఈ సంద ర్భంగా ఏఈ వశిష్ట, డిఇ సందీప్ సమాధాన మిచ్చారు.

# ఐ టి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శైలజా రామయ్యార్ దంపతుల వివాహ దినోత్సవం

## పాఠ్యపుస్తకాల పంపిణి టీ పి సి సి, కార్యదర్శి, పడకంటి రాజు చారి.

సైఫాబాద్, మేజర్ న్యూస్: ఇన్ఫర్మేషన్ తెక్నాలజీ శాఖ మంత్రి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఐఏఎస్ అధికారి, శైలజా రామయ్యర్ ల వివాహదినోత్సా వాన్ని పురస్కరించుకొని, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర కార్యదర్శి, పడకంటి రాజు చారి, ఇతర కాంగ్రెస్ నాయకులు గురువారం శ్రీధర్ బాబు దంపతులను కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా నగరం లోని అనాధ విద్యార్థిని, విద్యార్థులకు భోజనం, పాఠ్యపుస్తకాలు రాజు చారి నెత్రుత్వం లో అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాజు చారి మాట్లాడుతూ ప్రముఖుల పుట్టిన రోజులు, వివాహ దినోతచ్చా వాల సందర్భంగా, పేదలు, విద్యార్థుల కు ఇతోధికంగా తోచిన సహాయాన్ని అందించాలనే ధుద్దిళ్ళ శ్రీ పాదరావు మాటలను తాను మర్చిపోలేదని గుర్తు చేసుకున్నారు.

# కష్ట జీవికి.. తీరని కష్టం


విద్యుద్ షాక్‌కు గురైనా బ్యాగరి ఆంజనేయులు



దిక్కుతోచనిస్థితిలో చిన్నారులు

▶▶ కాళ్ళు చేతులు కోల్పోయిన ఆంజనేయులును ఆదుకుందాం
▶▶ పెయింటింగ్ పనుల్లో విద్యుత్ షాక్‌తో ఘటన
▶▶ భార్య బిడ్డలను రోడ్డున పడకుండా ఆదుకోవాలని వేడుకలు

కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 06 ) : దినసరి కూలిపనులకు వెళ్ళి నాలుగు రూపాయలు తీసుకోస్తే పూట గడవడమే కష్టంగా ఉన్నా కుటుంబానికి తీరని కష్టం వచ్చింది. పెయింటింగ్ పనులు చేస్తూ ఉపాది పొందుతున్న తరుణంలో విద్యుత్ వైర్లు తగిలి ప్రమాదవశాత్తు ప్రాణపాయస్థితికి చేరుకుంటే వైద్య సహాయం పొంది కాళ్ళు చేతులు కోల్పోయి బతుకు జీవుడా అంటూ బయటపడ్డాడు కానీ అసలే నిరుపేద కుటుంబం ఆపై కూలి పని చేస్తేనే బతికేది కష్టం ఇలా ఆ సంఘటన జరగడంతో ఆ కుటుంబం పూర్తిగా ఆర్థిక సంక్షభంలో నెట్టి వేయబడింది . ఆసుపత్రిలో చికిత్స కోసం అప్పులు చేసి కర్చు చేస్తున్న.. తప్పని పరిస్థితుల్లో ఈ కుటుంబం తమను దాతలు ఆదుకోమని ప్రాధేయపడుతున్నారు. పూట గడవడం కోసం పడుతున్న కష్టాన్ని కన్నీటితో వేడుకుంటున్నారు. దాతలు ఆ కుటుంబానికి అండగా నిలబడితే కార్మికునికి పునర్జన్మ దొరికే అవకాశం ఉంది. రంగారెడ్డి, జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల పరిధిలోని కొత్త ఆగిర్యాల గ్రామానికి చెందిన బ్యాగరి ఆంజనేయులు ( 28 ) గత నెల ఫిబ్రవరి 18 తేదిన రోజువారీగా కూలి పనుకి వెళ్ళే ఆంజనేయులు ఇంటికి రంగులు వేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ ప్రమాదం చోటుచేసుకుంది. బ్యాగరి ఆంజనేయులు శరీరం అంతా తీవ్ర గాయాలు కావడంతో మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తె ఆయన పరిస్థితిని అక్కడి వైద్యులు గమనించి హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. రోజు రోజుకు పరిస్థితి విషమిస్తున్న క్రమంలో రెండు కాళ్ళు, రెండు చేతులు తీసివేస్తేనే ఇతడు బ్రతకగలుగుతాడని గమనించిన వైద్యులు రెండుకాళ్ళు, రెండు చేతులు తీసేశారు. ఆంజనేయులుకు ఇద్దరు చిన్నారులు ఉన్నారు. వ్యవసాయం చేసుకోవడానికి భూమి లేక పోవడంతో కూలికి వెళ్ళి జీవనం సాగిస్తున్నామని ఆంజనేయులు భార్య నవనీత ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఎవరైనా దాతలు సహకరించి తమను ఆదుకోవాలని వేడుకుంటుంది. ఈ కుటుంబానికి ఎవరైనా దాతలు తోచినంత ఆర్థిక సహాయం చేయాలనుకుంటే ఈ క్రింది నంబర్లకు 9938318437,9949438413 గూగుల్ పే గానీ, ఫోన్‌పే గానీ చేయగలరు.


గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆంజనేయులు,దాతల సహాయం కోసం వేడుకుంటున్న భార్య

## గౌతమ్‌నగర్‌లో ప్రజాభిప్రాయ సేకరణ...



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 6): ప్రజా సమస్యలు తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుడ్‌మార్నింగ్ మణికొండ మార్నింగ్ వాక్‌లో మున్సిపల్‌లోని పుప్పాలగూడ సాయి గౌతమ్‌నగర్ చుట్టు ఉన్న ప్రజల స్థానిక సమస్యలపై ప్రజాభిప్రాయ సేకరణ సేకరించామని మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ అన్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ చెత్తా చెదారంతో నిండి ఉన్న ముష్కిం చెరువుకు అతి సమీపంలో ఈ ప్రాంతం కారణంగా దొమల బెడద తీవ్రతతో ప్రజల ఆనారోగ్యం పాలవుతున్నామని అన్నారు. అంతే కాకుండా కొంత మంది స్వార్థ పరులు లోతుగా బోరింగ్‌లు వేసి నీటిని తొడి ట్యాంకర్లకు ట్యాంకర్లు అమ్మకాలు చేపట్టడం ద్వారా భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని అన్నారు. విద్యుత్ కొతలు ఎక్కువ కావడంతో ఎండాకాలం కావడంతో వృద్దులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ తదితర సమస్యలపై సంబంధిత అధికారులకు తెలిపి సమస్యలపై పరిష్కారానికి ముందుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, సంగం శ్రీకాంత్, ఉపేందర్‌నాథ్‌రెడ్డి, యాలల కిరణ్, భానుచందర్, కందాట ప్రవీణ్, బోడ్డు శ్రీధర్, సుమనళిని, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ దండోరా మహాప్రదర్శనను విజయవంతం చేయాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 6): ఈనెల 11న చేవెళ్లలో జరిగే రంగారెడ్డి జిల్లా మాదిగ దండోరా మహాప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల అధ్యక్షులు ఊరెంట ప్రవీణ్‌కుమార్‌మాదిగ కోరారు. గురువారం చేవెళ్లలో ఎమ్మార్పీఎస్, అనుబంద సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎస్సీ వర్గీకరణ చట్టంలో అన్ని కులాలకు రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా జరిగేలా చూడాలని కోరారు. చేవెళ్లలో జరిగే మాదిగ దండోరా మహాప్రదర్శన సభకు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని తెలిపారు. ఈసమావేశంలో మద్దిలెటి మాదిగ, ప్రశాంత్ మాదిగ, శంకర్‌రావు, ప్రవీణ్, శివశంకర్, నాని భానుప్రసాద్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు ఉద్యోగావకాశాలు

▶▶ మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి
▶▶ ఐటీ శాఖమంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 06): అంతర్జాతీయ పరిశ్రమలను తీసుకవచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కాంగ్రెస్ కల్పిస్తుందని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గం తక్కుగూడ మున్సిపాలిటీలో ఐటీ శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా సుమారుగా 1500 కోట్లతో లెన్స్‌కార్డు కళ్ల అద్దాల పరిశ్రమ, డీసీపీ కార్యాలయం, 12 కోట్ల రూపాయలతో కందుకూరు, మహేశ్వరం మండలాల అభివృద్ధి పనులకు శంకుస్థాన చేయడంతో కందుకూరు నాయకులతో కలిసి మంత్రికి కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానించారు. సందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ... రాబోవు కాలంలో స్కిల్‌యూనివర్సీ ఏర్పాటుతో యువతకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా చదువుకున్న యువతియువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, నాయకులు దేప భాస్కర్‌రెడ్డి,కృష్ణ నాయక్, కె.రాణప్రతాప్‌రెడ్డి,ఎండి అఫ్జల్‌బేగ్, డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, సరికొండ జగన్, పాండు, ప్రశాంత్‌కుమార్, రాకేష్ గౌడ్,మహేందర్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపితోనే గ్రామాలు అభివృద్ధి

▶▶ ఎమ్మెల్సీల గెలుపు పట్ల సంబరాలు
▶▶ బీజేపి మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి




కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి06) : బారతీయ జనతా పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని బీజేపి మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం కొందుర్గు మండల కేంద్రం ముఖ్యకూడలిలో ఎమ్మెల్సీల గెలుపు పట్ల సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ... ఎమ్మెల్సీల గెలుపు స్పూర్తితో ముందుకు సాగుదాం అని అన్నారు. బీజేపి కార్యకర్తలు నిరంతర కృషి చేయడంతో పార్టీ అభివృద్ది చెందుతుందన్నారు. ప్రతి ఒక్కరు బీజేపి పార్టీ బలోపేతం కోసం సైనికుల్లా పని చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ది చెందాలంటే బీజేపితోనే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్యగౌడ్, శివారెడ్డి, శ్రీశైలం, బోయశంకర్, బల్వంత్‌రెడ్డి, అశోక్,తదితరులు పాల్గోన్నారు.

# అమెరికాలో ప్రవీణ్ మృతదేహనికి పోస్టుమార్టం పూర్తి

▶▶ థానా సభ్యులకు అప్పగించిన పోలీసులు
▶▶ శనివారం ఉదయం ఇండియాకు చేరుకునే అవకాశం


మృతుడు ప్రవీన్ తండ్రి రాఘవులుతో ఫోన్లో మాట్లాడుతున్న కేటీఆర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 06) : అమెరికాలో దుండగుడి కాల్పుల్లో మృతి చెందిన రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండల కేంద్రానికి చెందిన గంప ప్రవీన్ మృతదేహానికి గురువారం అక్కడి ఆసుపత్రిలో పోస్టు మార్టం పూర్తయ్యిందని అతని బందువుల ద్వారా సమాచారం. పోస్టుమార్టం అనంతరం అమెరికా పోలీసులు ప్రవీణ్ మృతదేహాన్ని థానా సభ్యులకు అందించారు. ఇన్స్యూరెన్స్‌కు సంబందించిన ప్రాసెస్ పూర్తయిన వెంటనే మృతదేహాన్ని ఇండియాకు తరలిస్తారని, శనివారం ప్రవీణ్ మృతదేహం ఇండియాకు చేరుకునే అవకాశం ఉందని తెలుస్తుంది.

### బాధిత కుటుంభానికి కేటీఆర్ పరామర్శ

చదువుకోసం అమెరికా వెల్లి దుండగుడి కాల్పులకు బలైన గంప ప్రవీణ్ కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింటెండ్ మాజీ మంత్రి కేటిఆర్ ఫోన్ ద్వారా పరామర్శించారు. గురువారం కేశంపేట మండల మాజీ ఎంపిపి రవీందర్ యాదవ్ కేశంపేటలో ప్రవీన్ కుటుంబ సభ్యులను కలసి ఓదార్చారు. ఈసందర్భంగా ప్రవీన్ తల్లి తండ్రులతో మాజీ మంత్రి కేటిఆర్ ఫోన్‌లో మాట్లాడుతూ వీలైనంత త్వరగా మృతదేహాన్ని ఇండియా రప్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఉన్నత చదువుల కోసం వెల్లి ప్రవీన్ మృతిచెందడం చాలా బాధాకరమని, కుటుంబ సభ్యులు దైర్యంగా ఉండాలని కేటిఆర్ కోరారు.


ప్రవీణ్ కుటుంభ సభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నేతలు

# కందనెల్లిలో అంబేద్కర్ నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కోసం...



- గ్రామ పెద్దల సమక్ష్యంలో భూమి పూజ
- అంగన్‌వాడీ చిన్నారులకు 30 కుర్చీలు ప్రదానం




పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 06): పెద్దేముల్ మండల కందనెల్లి గ్రామంలో గురువారం అంబెద్కర్ నూతన విగ్రహ పత్రిష్టాపనకోసం గ్రామ పెద్దలు ,అంబెద్కర్ యువసన సంఘం అధ్వర్యంలో భూమి పూజ చేశారు.అనంతరం అంగన్‌వాడీ చిన్నారులకు ఉచితంగా 30 కుర్చీలు బహుదానం చేశారు. ఈ కార్యక్రమంలో యువసన సంఘం అధ్యక్షుడు జనార్ధన్ , మాజీ సర్పంచ్ ఆర్గె బలరాం ,టోపాజీ మోహన్‌రెడ్డి,ప్రెస్ క్లబ్ చైర్మన్ శ్రీనివాస్‌చారీ, మధుసుదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,చింతలగంటి శ్రీనివాస్‌రెడ్డి,పదాల మోహన్,రవి, మట్టపు మల్లెశం,సర్వేశ్వర్‌రెడ్డి,జంగం మహేష్‌కుమార్, పరసింహ భూమే, భూమి శ్రీనివాస్,లియాకత్,సర్ధార్, శ్రీకాంత్, మహేష్,కించారం శ్రీనివాస్,ఆర్గె నర్సిములుతో పాటు తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబెద్కర్ విగ్రహం కోసం ప్రతి ఒక్కరి సహకరం ఉండాలన్నారు.

# సమాజంలో పెరిగిపోతున్న సైబర్ ఆర్థికనేరాల పట్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలి

## ఏఎస్ఐ పుండరీకం



మెుమిన్ పేట్ ,మేజర్ న్యూస్(మార్చి 06):సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ ఆర్థిక నేరాల పట్ల కంపెనీలో పనిచేసే కార్మికులతో పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని మొమిన్‌పేట్ ఎఎస్ఐ పుండరీకం అన్నారు. గురువారం మొరంగపల్లి శివారులో గల వోల్టా గ్రీన్ కంపెనీలో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా కంపెనీలో పని చేసే కార్మికులతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కంపెనీలో పని చేసే ప్రతి కార్మికుడు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ పత్రాలు తమ దగ్గర ఉంచుకోవాలన్నారు. అలాగే వాహనాలు నడుపుతున్నప్పుడు కంపెనీలో పనిచేస్తున్నప్పుడు ఫోనులో మాట్లాడరాదని సూచించారు. కంపెనీలో పనిచేసేందుకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు తమ వద్ద తప్పనిసరిగా తమ యొక్క ఆధార్ కార్డును తమ వద్ద ఉంచుకోవాలన్నారు. సైబర్ నేరాల వల్ల ఆర్థికంగా నష్టపోతే ఎక్కడ ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 19 30 కి ఫోన్ చేసి తమ యొక్క పూర్తి వివరాలు తెలపాలన్నారు. పోలీస్ డిపి కాల్స్ వస్తే ఫోన్ మాట్లాడవద్దని అపరిచితుల వ్యక్తులకు ఫోన్ పే గూగుల్ పే ద్వారా డబ్బులు పంపవద్దనీ ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ శివరామకృష్ణ, ప్లాంట్ ఇన్చార్జి రాము, సేఫ్టీ శివ, పోలీసు సిబ్బంది, వోల్టా గ్రీన్ కార్తికేయ సిబ్బంది,కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రులపై పీసీపీఎన్ డిటి విస్తృత తనిఖీలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 06): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రైవేట్ వైద్య కేంద్రాలపై పీసీపీఎన్ డిటి చట్ట అమలును పర్యవేక్షిస్తూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఆరోగ్య - కుటుంబ సంక్షేమ కమిషనర్, ఎమ్.డి. ఎన్‌హెచ్‌ఎం, తెలంగాణ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సి. ఉమా గౌరి నేతృత్వంలో ఈ తనిఖీలు కొనసాగాయి.

అధికారుల ప్రత్యేక బృందం కార్యాచరణ

ఈ తనిఖీల్లో డాక్టర్ సత్యవతి (డిప్యూటీ జిల్లా మెడికల్ - హెల్త్ ఆఫీసర్, కీసర డివిజన్), డాక్టర్ గీతా (జిల్లా ప్రోగ్రామ్ అధికారి, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్ట విభాగం), డాక్టర్ చంద్రకళ (జిల్లా ప్రోగ్రామ్ అధికారి, పీసీపీఎన్‌డిటి), డాక్టర్ వినోద్ (అసిస్టెంట్ ప్రోగ్రామ్ అధికారి, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్ట విభాగం) కీలకంగా పాల్గొన్నారు.

తనిఖీ చేసిన ఆసుపత్రులు

ఈ తనిఖీల్లో ఈసీఐఎల్‌లోని జెనియా హాస్పిటల్, శ్రీకర హాస్పిటల్స్, కొంపల్లిలోని శ్రీ నందక ఫెర్టిలిటీ - లాపరోస్కోపీ హాస్పిటల్, మెడ్‌ప్లస్ హెల్త్ సర్వీసెస్ లిమిటెడ్, శ్రీకర హాస్పిటల్ (సినీ ప్లానెట్ సమీపం), కూకటపల్లిలోని అంకుర హాస్పిటల్, ఉప్పల్‌లోని టీఎక్స్ హాస్పిటల్‌పై అధికారుల బృందం తనిఖీలు నిర్వహించింది.

తనిఖీల్లో ప్రధాన పరిశీలన అంశాలు

తనిఖీల సమయంలో పీసీపీఎన్‌డిటి చట్టానికి అనుగుణంగా ఆసుపత్రుల అనుమతులు, రికార్డు నిర్వహణ, ఫామ్-ఎఫ్ నమోదు, స్కాన్ నివేదికలు, రోగి అనుమతి పత్రాలు, అల్ట్రాసౌండ్ యంత్రాల వినియోగం పరిశీలించారు. అర్హత కలిగిన వైద్యులు మాత్రమే యంత్రాలను వినియోగిస్తున్నారా అనే అంశంపై సమీక్ష నిర్వహించారు. అదనంగా, ప్రసవశాలల్లో సిజేరియన్ డెలివరీల సంఖ్య, వాటి కారణాలపై 'సి-సెక్షన్ ఆడిట్లు' నిర్వహించారు. ఆసుపత్రుల వద్ద తప్పనిసరిగా ప్రదర్శించాల్సిన నోటీసులు, బోర్డుల తనిఖీ చేయడంతో పాటు సిబ్బంది అర్హతలు మరియు శిక్షణకు సంబంధించిన వివరాలు పరిశీలించారు.

పీసీపీఎన్ డిటి అమలుపై కఠిన చర్యలు: డాక్టర్ ఉమా గౌరి

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సి. ఉమా గౌరి మాట్లాడుతూ, ప్రైవేట్ వైద్య సంస్థల్లో పీసీపీఎన్‌డిటి చట్టం ఖచ్చితంగా అమలవ్వాలి. అనుమతులు లేని ఆసుపత్రులు, సరైన రికార్డులు లేనివారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. రాష్ట్ర స్థాయి మానిటరింగ్ - అమలు కమిటీ ఆధ్వర్యంలో ఈ తనిఖీల్లో గుర్తించిన డేటాను ప్రతిరోజూ సమీక్షిస్తాం అని వెల్లడించారు.



## ప్రశాంతంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు



కొడంగల్, మార్చి 6 (మేజర్‌న్యూస్): ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రశాంతంగా కొనసాగినట్లు పరీక్షల చీఫ్ సూపరిండెంట్‌లు మధు, విజయలక్ష్మీ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏ, బీ రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏ కేంద్రంలో 243 మంది పరీక్ష రాయాల్సి ఉండగా నలుగురు, బీ పరీక్షా కేంద్రంలో 302 మంది పరీక్ష రాయాల్సి ఉండగా ఒకరు గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలను కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ పరిశీలించారు. పరీక్షా కేంద్రాల దగ్గర పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

కొడంగల్, మార్చి 6 (మేజర్ న్యూస్): కొడంగల్ మండలంలోని హుసేన్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొడంగల్, దౌల్తాబాద్ మండలాల ఎంఈవోలు రాంరెడ్డి, వెంకటస్వామి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని, విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని తెలిపారు. వార్షికోత్సవంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇల్లూరి క్రాంతికుమార్, హస్నాబాద్, పెద్దనందిగామ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నర్సిములు, రాజరత్నం, ఉపాధ్యాయురాలు సంధ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ డిఎల్‌పిఓగా బాధ్యతలు చేపట్టిన రతన్ సింగ్....

★పారిశుద్ధ్య పనుల పై ప్రత్యేక శ్రద్ధ పెడతనన్న ఇంచార్జ్ డిఎల్‌పిఓ



తాండూర్ రూరల్,మేజర్ న్యూస్(మార్చి06):తాండూర్ డివిజన్ ఇంచార్జ్ డిఎల్‌పిఓగా రతన్ సింగ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఇది వరకు తాండూరు డిఎల్‌పిఓగా బాధ్యతలు నిర్వహించిన శంకర్ నాయక్ బదిలీపై నల్గొండ జిల్లా దేవరకొండ డివిజన్ కు వెళ్లగా ఆయన స్థానంలో రతన్ సింగ్‌ను ఇంచార్జ్ డిఎల్‌పిఓగా నియమించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గ్రామాలలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పంచాయతీ కార్యదర్శులకు ఆయన సూచించారు.ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.అనంతరం ఇంచార్జ్ డిఎల్‌పిఓగా బాధ్యతలు తీసుకున్న రతన్ సింగ్‌ను ఎంపీడీవో విశ్వ ప్రసాద్ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లు నాణ్యతతో వేయాలి....

★కాంగ్రెస్ యువ నాయకులు రాము

★చెంగోల్,చింతామణి పట్నంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(మార్చ్ 06):సిసి రోడ్లు నాణ్యతతో వే యాలని కాంగ్రెస్ యువ నాయకులు రాము తెలిపారు.మండల పరిధిలోని చెంగోల్,చింతామణిపట్నం గ్రామాలలో సిసి రోడ్ల పనులు గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సహకారంతో చెంగోల్,చింతామణి పట్నం,పర్వతాపూర్, గ్రామాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రమేష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్చ్ 11న చేవెళ్ల కు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణమాదిగ రాక

**- ఎస్సీ వర్గీకరణలో రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా చేయాలి - మంత్రి వర్గంలో మాదిగలకు 2 స్థానాలు కేటాయించ**

**- చేవెళ్ల లో జరిగే రంగారెడ్డి జిల్లా మాదిగ దండోరా మహా ప్రదర్శనను విజయవంతం చేద్దాం**



షాబాద్ మేయర్ న్యూస్ ( మార్చ్ 06 ) :రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న ఎస్సీ వర్గీకరణ చట్టంలో అన్ని కులాలకు రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా జరిగేలా చూడాలని ఈరోజు చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘల అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల అధ్యక్షులు ఉరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్స్ మద్దిలేటి మాదిగ , గట్టగాళ్ల ప్రశాంత్ మాదిగ, ఎంఎస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసరం శంకర్ రావు, ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కడిగాళ్ల ప్రవీణ్, జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాదిగ గార్లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మీద నియమితులైన జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏక సభ్య కమిషన్ సమర్పించిన నివేదిక లోపభూయిష్టంగా ఉందని అన్నారు.వివిధ కులాలను గ్రూప్ లలో చేర్చే అంశంలో మరియు వివిధ గ్రూప్ లకు రిజర్వేషన్లు కేటాయించే విషయంలో నిర్దిష్టమైన ప్రామాణిక సూత్రాలను పాటించలేదని అన్నారు.అందువల్లనే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన ఈ ఎస్సీ వర్గీకరణ మీద ఎస్సీలలో ఉన్న ఏ కులం కూడా సంతృప్తిగా లేదని అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించాలని అన్నారు.గ్రూప్ – 1 లో ఉన్న మన్నె ,పంబాల కులాలను గ్రూప్ – 3 లో చేర్చాలని డిమాండ్ చేశారు.గ్రూప్ – 2 లో ఉన్న మాదిగలకు న్యాయబద్ధంగా రిజర్వేషన్లు కేటాయించడంలో కమిషన్ వివక్షతను చూపెట్టిందని అన్నారు.అత్యధిక జనాభా కలిగి ఉన్న మాదిగలకు 9% రిజర్వేషన్లు కేటాయించడం అన్యాయమని అన్నారు. జనాభా ప్రాతిపదికన చూస్తే 12% రావాలని లేదా కమిషన్ నియమ నిబంధనలు పాటించినా 11% రిజర్వేషన్ వస్తాయని అన్నారు.కానీ మాల కులానికి లాభం చేకూర్చడం కోసమే కమిషన్ మరియు రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయతను ,హేతుబద్ధతను పాటించలేదని అన్నారు.ఇప్పటికైనా ఈ లోపాలను, పొరపాట్లను సవరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణను చేపట్టాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్ ఉద్యమ ప్రయాణంలో ముందుకు సాగుదామని తెలియజేస్తున్నాం అదే విధంగా ఈ నెల 11 న చేవెళ్ల లో జరిగే రంగారెడ్డి జిల్లా మాదిగ దండోరా మహా ప్రదర్శనను విజయవంతం చేయాలనీ విజ్ఞాప్తి చేస్తున్నాం ఈకార్యక్రమంలో మొయినాబాద్ మండల ఉపాధ్యక్షులు రాజు, ఊరేళ్ళ అధ్యక్షులు గంగారం నరేష్, దమర్గిద్ద అధ్యక్షులు చందు, ఘనపూర్ అధ్యక్షులు ఇదులపల్లి రాములు,ఎంకెపల్లి అధ్యక్షులు మాదిగ ప్రసాద్, గుండాల అధ్యక్షులు మల్లేష్, కందడ అధ్యక్షులు గురిగాళ్ల మహేందర్, అల్లవాడ అధ్యక్షులు శివంగాళ్ల విజయ్ కుమార్,అనంత రాములు, బొర్ర రమేష్, చేవెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థులను బలపరిచిన ఉద్యోగులు ఉపాధ్యాయులకు అభినందనలు

**"భారతీయ జనతా పార్టీ మీర్పేట్ అధ్యక్షులు బిక్షపతి చారి"**



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 06):ఉమ్మడి మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మల్కా కొమరయ్యకి కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ విజయాన్ని కైవసం చేసుకున్న బిజెపి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డికి హృదయపూర్వక అభినందనలు మీర్పేట్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి చారి పసునూరి తులసి ముఖేష్ ముదిరాజ్ తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ ఎం ఎం సి లో అధ్యక్షులు ఆధ్వర్యంలో మీర్పేట్ చౌరస్తాలో స్వాగత్ గ్రాండ్ హొటల్ ముందు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకోవడం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిజెపికి సదా అండగా నిలిచిన తెలంగాణ పట్టభద్రుల మరియు ఉపాధ్యాయు కుటుంబానికి నిత్యం శ్రమించిన పార్టీ కార్యకర్తలకు ఈ విజయం అంకితం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు రక్షణ ఎలక్షన్లు వచ్చిన భారతీయ జనతా పార్టీకీ ఓటు వేసి గెలిపియ్యడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు కోడేరు సోమేశ్వర్, గాజుల మధు, జిల్లా నాయకులు మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కీసర హరినాథ్ రెడ్డి, గౌరీ శంకర్, కీసర కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గడ్డం జగన్, జెడి కుమార్, తిరుపతి రెడ్డి, కాశిరాం యాదవ్, సత్తయ్య, సుధాకర్, విక్కీ సాగర్, ప్రవీణ్, ప్రశాంత్, శ్రీనివాస్ రెడ్డి,చందు, గోపాల్ శివకుమార్ చారి, అనిల్ రవి వెంకటేష్, రజిని, లత శ్రీ అర్పిత, అనిత రెడ్డి, మల్లేష్ చంద్రశేఖర్ చారి, మురళి చారి, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాలల అస్తిత్వానికి పోరాడుదాం : మాల సంఘాల జేఏసీ



చేవెళ్ల, మేజర్న్యూస్(మార్చి 6): మాలల అస్తిత్వానికి పోరాడుదామని సమతా సైనిక్దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్, జిల్లా అధ్యక్షులు మాచన్పల్లి రామస్వామి, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ.... మాలలపై జరుగుతున్న కుట్రలు, వర్గీకరణ ముసుగులో దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వర్గీకరణ ముసుగులో మాలలను ద్రోహులుగా, దోషులుగా చిత్రీకరించడం సరికాదన్నారు. డా.బాబా సాహెబ్ అంబేద్కర్ త్యాగాలు, పోరాటాల ద్వారా వచ్చిన రిజర్వేషన్లను అందిపుచ్చుకోవడమే తప్పు చేసినట్లుగా సమాజానికి చెప్పడం దురదృష్టకరమన్నారు. వేల సంవత్సరాలుగా అంటరానితనంతో అల్లాడుతున్న మాలలపై పాటలు, రచన రూపంలో దాడులు చేయడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైన మాలలలోని మేధావులు, రాజకీయ నాయకులు, ఉద్యమకారులు, విద్యార్థులు మేల్కొని మాలల అస్తిత్వంకై పోరాడాలని పిలుపునిచ్చారు. చేవెళ్లలో ఎస్సీ డిక్లరేషన్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ను 18శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం నాయకులు మల్లెపల్లి శ్రీనివాస్, సత్యం, బురాన్ మహేశ్, బ్యాగరి సంజీవ తదితరులు ఉన్నారు.

# బిజెపితోనే రాష్ట్రంలో అభివృద్ధి..!

## –రాష్ట్ర నాయకులు అంజన్ కుమార్




గండిపేట, మేజర్ న్యూస్ (మార్చి 06) : రాష్ట్రంలో ప్రజలు భారతీయ జనతా పార్టీని ప్రగాఢంగా విశ్వసిస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు టి.అంజన్ కుమార్ అన్నారు. ఇటీవల ఉమ్మడి కరీంనగర్ –ఆదిలాబాద్ –నిజామాబాద్ –మెదక్ టీచర్ ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను బిజెపి అభ్యర్థులు మల్కా కొమరయ్య, అంజిరెడ్డిలు కైవసం చేసుకోవడంతో బిజెపి అధ్యక్షులు మండే నాగేష్ ఆధ్వర్యంలో నార్సింగి చౌరస్తాలో సంబరాలు చేసుకున్నారు. అందులో భాగంగా టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు భారతీయ జనతా పార్టీ పట్ల పూర్తి నమ్మకంతో ఉన్నారని అన్నారు. ప్రజలు రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీని గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన అభివర్ణించారు. ఈ మేరకు పార్టీ శ్రేణులు శ్రమించాలని సూచించారు. ఎక్కడైనా ఏవైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తేవాలని ప్రజల సమస్యల పట్ల పోరాటానికి బిజెపి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చెర్మన్ నరేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, బిక్షపతి, శివరాజ్, బుచ్చిరెడ్డి, సాయి కిరణ్, కృష్ణ, జైదీప్, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా రైతులకు ఇచ్చి పట్టాలకు కబ్జా భూములు చూపించాలి



కందుకూరు, మేజర్న్యూస్ ( మార్చి 06): ఫార్మా సీటీలో భూములు కోల్పోయిన రైతులకు ఇచ్చిన పట్టాలకు కబ్జా చూపించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ ఆకులమైలారం గ్రామశాఖ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి తిరిగి సమస్యలపై సర్వే నిర్వహించారు.గ్రామంలో అనేక మంది నిరుపేదలకు ఇళ్లు లేవని, రేషన్కార్డులు, పెన్షన్లు, జిరో కరెంట్ బిల్లులు, ఫార్మా ఇళ్ల స్థలాలు, పీవోటి భూములు సమస్యలు సర్వే దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఇండ్ల మధ్యన రోడ్లపై మురుగు నీరు పారుతుందని, పంచాయతీ కార్యదర్శి ద్వారా సమస్య పరిష్కరించే విధంగా కృషి చేసినట్లు తెలిపారు.గ్రామాలలో సమస్యలను పరిష్కరించకపోతే సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దుబ్బాక రాంచందర్,శాఖ కార్యదర్శి నోముల నర్సింహా, సభ్యులు గుండు మహేందర్, అచ్చన శివయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డ పెళ్ళికి జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ రూ.21వేల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్న్యూస్ (మార్చి 06): కడ్తాల్ మండలం మైసిగండి గ్రామానికి చెందిన కేతావత్ నీలా రెడ్య దంపతుల కుమార్తె అశ్విని వివాహం గురువారం నిర్వహించగా ఈ కార్యక్రమాన్ని కడ్తాల్ మాజీ జడ్పిటిసి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నీల, రెడ్యనాయక్ దంపతుల కుమార్తె అశ్విని వివాహానికి 21వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు పట్టుచీరను కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్, హరిచంద్ నాయక్, మాజీ ఎంపీటీసీలు సక్రి, ప్రియా రమేష్, మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు, నాయకులు రవి, రాజా, శ్రీను, గోపాల్ ,రాజశేఖర్,బిక్కు, మల్లేష్, హిరా, రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల రెగ్యులైజేషన్కు ఈనెల 31 తుది గడువు

## – ఎంపిడిఓ కుసుమమాధురి




ఆమనగల్లు, మేజర్న్యూస్ (మార్చి 06):అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొని 2020లో వెయ్యి రూపాయల రుసుము చెల్లించి ఎల్ఆర్ఎస్కు దరకాస్తు చేసుకున్న వారందరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించినట్లు ఆమనగల్లు మండలపరిషత్ అభివృద్ధి అధికారిణి కుసుమమాధూరి తెలిపారు. దరకాస్తు దారుడు ఎల్ఆర్ఎస్ కింద 25శాతం రాయితీ రుసుము చెల్లించి అనధికార లేఅవుట్లలోని తమ ప్లాట్లను ఈనెల 31 లోగా రెగ్యులరైజ్ చేసుకోవాలని ఆమె కోరారు. ఈ మేరకు గురువారం ఎంపిడిఓ సంబంధిత వివరాలను వెల్లడిస్తూ ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలంతా సద్వినీయోగం చేసుకోవాలని కోరారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 06): తుక్కుగూడలో పర్యటనకు వచ్చిన మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించిన జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, కాంగ్రెస్ నాయకులు.

# వివిధ శుభకార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి....



### పలువురు నేతలతో కలసి పాల్గొన్న పైలట్


తాండూర్,మేజర్ న్యూస్ (మార్చి 06):తాండూరు పట్టణంలోని పలు చోట్ల జరిగిన వివిధ శుభకార్యక్రమాలలో తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు.బిఆర్ఎస్ పార్టీ నేతలు,పలువురు తో కలిసి రోహిత్ రెడ్డి పాల్గొన్నారు.పెళ్లి కార్యక్రమాల తోపాటు వివిధ శుభకార్యాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను మాజీ ఎమ్మెల్యే ఆశీర్వదించారు.రోహిత్ రెడ్డి వెంట నర్సిరెడ్డి, శ్రీనివాస్ చారి,పెద్దేముల్ కు చెందిన శ్రీనివాస్ యాదవ్(పెద్దేముల్ )రమేష్ (రుక్మాపూర్)తోపాటు సర్వేశ్వర్ రెడ్డి,మున్సిపల్ కు చెందిన వెంకటప్ప, రమేష్,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆల్వాల్ ప్రభుత్వ ఐటీఐలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ మేళా : ఐటీఐ ప్రిన్సిపాల్ పి.శంకరయ్య

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 06): ఈ నెల 10న, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆల్వాల్ ప్రభుత్వ ఐటీఐలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ మేళా నిర్వహించనున్నారు. ఐటీఐ పూర్తి చేసిన యువతీ, యువకులు అప్రెంటిస్ షిప్ ట్రైనింగ్ కోసం హాజరుకావచ్చని ప్రిన్సిపాల్ పి. శంకరయ్య తెలిపారు. ఈ మేళాలో మేధా సెర్వో డ్రైవ్స్, మహీంద్ర అండ్ మహీంద్ర, హెచ్బిఎల్ పవర్ సిస్టమ్ లిమిటెడ్, థిసెంక్రూప్ ఇండస్ట్రీస్ సహా 20-30 ప్రముఖ కంపెనీలు పాల్గొని ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకురానున్నాయి. ఆసక్తిగల అభ్యర్థులు ఒరిజినల్, జిరాక్స్ సర్టిఫికెట్లు, బయోడేటాతో హాజరుకావాలని సూచించారు.మరిన్ని వివరాలకు: ఫో.నం. 98491 88346వెబ్సైట్: www.apprenticeshipindia.gov.in యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి. శంకరయ్య సూచించారు.



# నూతన రెడిమిక్స్ కాంక్రీట్‌ను ప్రారంభించిన తిరుపతిరెడ్డి



కొడంగల్, మార్చి 6 (మేజర్ న్యూస్): కొడంగల్ పట్టణ శివారులోని కోస్గి రోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి రెడిమిక్స్ కాంక్రీట్‌ను కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్త ఆహ్వానం మేరకు పార్టీ నాయకులతో కలిసి ఆయన గురువారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంపెనీ యజమానులు పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, సోమ రమేశ్‌కుమార్‌గుప్త, సరాఫ్ శ్రీనివాస్‌గుప్త, రాకేశ్‌గుప్త, నవీన్‌గుప్త తదితరులు తిరుపతిరెడ్డిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్, నారాయణపేట జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లు రాజేశ్‌రెడ్డి, వార్ల విజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్, నర్సిములుగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, వైస్ చైర్మన్ ఆకారం వేణు, యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ కృష్ణంరాజు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు సంజీవ్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సయ్యద్ అంజద్, వెంకట్‌రెడ్డి, శంకర్‌నాయక్, పకీరప్ప, సాయిలు, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్, జీ.రాము, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ...

**మొదటిపేజీ తరువాయి...** గురువారం పలు అభివృద్ధి పనులకు ఆయన కాడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని దౌల్తాబాద్ మండలంను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పమని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎక్కడికక్కడ అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు పలు గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. వచ్చే నాలుగేళ్లలో కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని మండలలా రూపురేఖలు మారిపోనున్నాయన్నారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రావు, కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు వెంకట్ రెడ్డి,జంగం వీరన్న,మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్,మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఓలిగిరి మహిపాల్, మాజీ ఉప్ప సర్పంచ్ సరోజ కృష్ణ, దౌల్తాబాద్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేడిమిని తగ్గించడానికి చెట్లు నాటడమే పరిష్కారం

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచ ఉష్ణోగ్రత 2050 నాటికి 1.5 డిగ్రీల సెల్సియస్, 2100 నాటికి 2-4 డిగ్రీల సెల్సియస్లు పెరుగుతాయనే అంచనా ఉందని, ఈ అసాధారణ వేడిమిని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ తమకు వీలయినంతగా చెట్లు నాటడం ఒక్కటే పరిష్కారమని ఐఐటీ హైదరాబాద్ లోని రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం చల్లపల్లి సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం 'శక్తి, ఆరోగ్య సంరక్షణలో కొత్త సరిహద్దులు' అనే అంశంపై నిర్వహించిన ఒకరోజు సింపోజియంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు. స్కాలర్ సైంటిఫిక్ సహ-సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం శక్తి, ఔషధ రంగాల లోని ప్రముఖులను ఆహ్వానించి, ఈ కీలక రంగాలలో తాజా పురోగతులు, సవాళ్లపై లోతైన అవగాహనతో కూడిన చర్చలకు వేదికగా నిలిచింది. స్థిరమైన ఇంధన వనరుల అత్యవసర అవసరాన్ని ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం నొక్కి చెబుతూ,గ్రీన్ హైడ్రోజన్ సామర్థ్యాన్ని, పెరుగుతున్న ప్రపంచ ఉష్ణోగ్రతల ముఖ్యమైన సమస్యను ప్రముఖంగా ప్రస్తావించారు. సాంప్రదాయ ఇంధనాలతో హైడ్రోజన్ ను అనుసంధానించడం యొక్క సాధ్యాసాధ్యాల గురించి ప్రొఫెసర్ చల్లపల్లి క్లిష్టమైన ప్రశ్నలను లేవనెత్తారు. శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి సహజ వాయువు, ఇథనాల్ తో హైడ్రోజన్ ను కలపడం యొక్క తక్షణ అన్వేషణకు ఆయన మద్దతు ఇచ్చారు.

# తహసీల్దార్ కార్యాలయంలో చలివేంద్రం



కొడంగల్, మార్చి 6 (మేజర్ న్యూస్): వేసవిని దృష్టిలో ఉంచుకొని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ మాట్లాడుతూ వేసవి ఎండల తీవ్రత పెరగడంతో కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్‌లు శ్రీనివాస్, అనిత, ఆర్ఐ రాఘవేందర్, కార్యాలయ సిబ్బంది సంధ్యారాణి, శ్రీకాంత్, గోపాల్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారిణిగా నియమితులైన డా. సి. ఉమా గౌరీకి ఉద్యోగుల జేఏసీ సన్మానం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 06): ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మరియు తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షులు బి. రవి ప్రకాష్ , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిగా నియమితులైన డాక్టర్ సి. ఉమా గౌరీ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా కార్యదర్శి భరత్ కుమార్, జిల్లా కోశాధికారి శేష సాయి, గిరికాంత్, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు కార్తీక్, కోశాధికారి అక్షయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మి ప్రసన్న, మేడ్చల్ యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్, వినయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. ఉమా గౌరీ, ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులకు తనపై చూపిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యశాఖలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తాను కట్టుబడి ఉంటానని, అందరికీ సహకారం అందించాలని కోరారు.

## వ్యవసాయ పొలంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

### మారేపల్లి - మారేపల్లితండా సమీపంలో ప్రత్యక్ష్యం




పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 06): గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం పెద్దేముల్ మండల మారేపల్లి - మారేపల్లితండా సమీపంలో చోటుచేసుకుంది.ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ మండల మారేపల్లి నుండి మారేపల్లితండాకు వెళ్లె మార్గంలో కుర్వ దస్తప్ప వ్యవసాయ పోలంలో గుర్తు తెలియని వ్యక్తి శవం పడిఉంది. ఈ విషయం గ్రామ ప్రజలు సమాచారంతో పెద్దేముల్ పోలీసులు అక్కడికి వెళ్లి చూడగా శవం పై బనీను, నెక్కర్ ఉంది పోలీసులు తెలియచేశారు. శవంకు సంబందించిన ఎవరు అనేది పూర్తి సమాచారం రాలేదని,ప్రస్తుతం తాండూరు మార్చురిలో శవం ఉందని సమాచారం రాకపోతే గ్రామ పంచాయతి పిర్యాదుకు కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలియచేశారు.

### కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి: పిఎసి చైర్మన్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ కార్యాలయం ను కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు.

# బిజెఎంసిలో ఎమ్మెల్యే సహకారంతో సమస్యల పరిష్కారం

## కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్ నేత



గండిపేట, మేజర్ న్యూస్ (మార్చి 06) :బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హిమగిరి నగర్ కాలనీలో ప్రజలు రోడ్ల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ నేతలు అన్నారు. ఈ మేరకు రోడ్ల సమస్యను పరిష్కరించాలని వారు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిమగిరి నగర్ కాలనీ రోడ్ నెంబర్ 3 లోని కొన్ని వీధుల్లో రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. దీంతో ఎప్పుడు ఎక్కడ ఎలాంటి ప్రమాదం చోటు చేసుకుంటుందోనని ప్రజలు ఆందోళనకు గురవుతున్నట్లు వివరించారు. నిత్యం ప్రమాదాలతో సహవాసం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడినట్లు తెలిపారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్రకు ఫోన్లో సంప్రదించారు. హిమగిరి నగర్ కాలనీలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని ఆదేశించడంతో కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలో కార్పొరేషన్ లో ఏవైనా సమస్యలు తలెత్తితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రోత్సాహంతో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్న పరిష్కరిస్తామని అన్నారు. ప్రజల సమస్యలను ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరించేలా చర్యలు చేపడతామని వారు హామీ ఇచ్చారు.

# రైతు సంక్షేమమే మా లక్ష్యం....

- భారతీయ కిసాన్ సంగ్ నూతన అధ్యక్షుడు కొండెల సాయి రెడ్డి
- భారతీయ కిసాన్ సంగ్ నూతన అధ్యక్షుడికి ఘన సన్మానం







శామీర్‌పేట,మేజర్ న్యూస్(మార్చి06):రైతు సంక్షేమమే మా లక్ష్యమని భారతీయ కిసాన్ సంగ్ నూతన అధ్యక్షుడు కొండెల సాయి రెడ్డి అన్నారు.గురువారం భారతీయ కిసాన్ సంగ్ మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో అఖిల భారతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన కొండెల సాయి రెడ్డి కు శామీర్‌పేట మండలం అలియాబాద్ రైతు వేదికలో ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కె. రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...., రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటూనే సమాజానికి ఆహారాన్ని అందిస్తున్నారని, అన్ని పంటలకు కనీస మద్దతు ధర కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రైతు చైతన్యం దేశ అభివృద్ధికి మార్గదర్శకమని, రైతు రాజు అనే భావనను పునరుద్ధరించేందుకు ప్రభుత్వాలు అన్నివిధాలుగా సహకరించాలని కోరారు. భారతీయ కిసాన్ సంగ్ దేశవ్యాప్తంగా అతి పెద్ద రైతు సంఘంగా కొనసాగుతుందని, దేశభక్తి కలిగిన కార్యకర్తలకు రాష్ట్ర, జిల్లా, గ్రామ స్థాయిల్లో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జోగినపల్లి రంగారావు, ఉపాధ్యక్షులు పన్యాల వెంకట రెడ్డి, కార్యదర్శి బోరంపేట మల్లారెడ్డి, కె. సురేందర్ రెడ్డి, పి. సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎస్. ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా రెండవ రోజు ఇంటర్ పరీక్షలు ...

- ఇద్దరు విద్యార్థులు గైరాజర్
- చీఫ్ సూపరిండెంట్ అన్వర్

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 06):రెండవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాతంగా జరిగాయి. ఇద్దరు విద్యార్థులు గైరాజర్ అయినట్లు పెద్దేముల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ పరీక్షల చీఫ్ సూపర్‌డెంట్ అన్వర్ గురువారం తెలియచేశారు. పరీక్ష సమయం పూర్తి అయిన తరువాత ఎవరిని అనుమతి ఇవ్వలేదన్నారు. మొత్తం 177 మంది విద్యార్థులు హజరు కావలసి ఉండగా, ఇద్దరు గైరాజర్ కాగ, 175 మంది విద్యార్థులు పరీక్షలకు హజరైనట్లు చెప్పారు. పరీక్ష సెంటర్ వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేయడం జరిగిందని , చుట్టు పక్కల ఉన్న జీరాన్స్ సెంటర్‌లను మూయిచడం జరిగిందని పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలియచేశారు. పరీక్ష నిర్ణీత సమయానికి విద్యార్థులు ఒక్క నిమిషం ఆలస్యం అయిన కేంద్రంలోని అనుమతించ వద్దని ఇంటర్ బోర్డు నిబందనలు విధించడంతో విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు.



# ఇంటర్ రెండవ రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది

- మేడ్చల్ జిల్లాలో 977 మంది విద్యార్థులు గైర్హాజర్
- పరీక్షా కేంద్రాల పరిశీలనలో డిఐఈఓ కిషన్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 06)ః ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల రెండవ రోజూ మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి (డిఐఈఓ) ఎం. కిషన్ తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించామని ఆయన పేర్కొన్నారు.రెండవ రోజు పరీక్షకు జనరల్ విద్యార్థులు 62,886 మందికి గాను 61,941 మంది హాజరయ్యారు, 945 మంది గైర్హాజరయ్యారు. అదే విధంగా, ఒకేషనల్ విద్యార్థులు 1,060 మందికి గాను 1,028 మంది పరీక్ష రాయగా, 32 మంది గైర్హాజరయ్యారు.మొత్తం 63,946 మంది విద్యార్థులలో 977 మంది గైర్హాజరయ్యారు, మొత్తం 62,969 మంది విద్యార్థులు పరీక్ష రాశారు.జిల్లాలో ఎక్కడా మాలప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని అధికారులు తెలిపారు. ఉదయం డిఐఈఓ కిషన్ కొన్ని పరీక్షా కేంద్రాలను సందర్శించి, పరీక్షా నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందిగా చేయాలని అధికారులకు సూచించారు.తదుపరి పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని జిల్లా పరీక్షా కమిటీ వెల్లడించింది.

# కుల సంఘాలను నమ్మించి మోసం చేసిన సబితారెడ్డి


★బీజేపీ నాయకులు అందెల శ్రీరాములు యాదవ్



మహేశ్వరం, మేజర్‌న్యూస్ ( మార్చి 06): బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితాంద్రారెడ్డి అన్ని కుల సంఘాలను నమ్మించి మోసం చేశారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ ఆరోపించారు. గురు వారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ... తుక్కుగూడ మున్సిపాలిటీ లోని చెన్నాయిగూడలో గత ప్రభుత్వం మాజీ మంత్రి రావిర్యాలలోని కులసంఘాలకు భూములు కేటాయించిన భూములలో పరిశ్రమలు ఎలా స్థాపిస్తున్నారని ప్రశ్నించారు. అన్ని కుల సంఘాలను నమ్మించి వారి ఓట్లతో ఎన్నికల్లో గెలుపొందారని అన్నారు. నియోజకవర్గం ప్రజలు తన హామీలతో నమ్మి మోసపోయారని తక్షణమే కుల సంఘాలకు ఇచ్చిన స్థలాలను వెంటనే ఇవ్వాలని లేనిచో పెద్దఎత్తున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# తాండూరులో జరిగిన పెళ్లి వేడుకల్లో పాల్గొన్న ఆర్బిఓఎల్ ఎండీ సరళ శ్రీనివాస్ రెడ్డి

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సరళ రెడ్డి



తాండూరు,మేజర్‌న్యూస్(మార్చి 06):తాండూరు పట్టణంలో గురువారం నాడు జరిగిన పలు వివాహ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఐన శ్రీనివాస్ రెడ్డి సతీమణి ఐన ఆర్బిఓఎల్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి బుయ్యని సరళశ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.పలువురు పార్టీ నేతలు మహిళా నాయకురాళ్లతో కలిసి పెల్లి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.పెళ్లిళ్ల నిర్వాహకులు సరళశ్రీనివాస్ రెడ్డి రాగానే మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికారు.ఆహ్వానం పలికి నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు:వికాస్ జ్యోషి,ఉదయ్ భాస్కర్ రెడ్డి,బంటు వేణుగోపాల్,బాతుల నాగు,బుయ్యని పిఆర్ఓ విష్ణువర్ధన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.